TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను

నమస్తే భారత్

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా విలేకర్లు కావలెను. పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 85 ISSUE NO : 85 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | శుక్రవారం, ఆగష్టు 29 2025 Friday,August,29,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4/- RS : 4/-



కుటుంబ వివరాలు..

పథకాల నమోదు

అందరికీ లబ్ధి కలిగేలా

పథకాల రీ డిజైన్

అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం చంద్రబాబు

## ఆధార్ తరహాలో
# ఫ్యామిలీ కార్డు

**అమరావతి, ఆగస్టు 28 :** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ అవ సరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో మిగతా2లో...

## గోదావరి జలాల తరలింపులో
# శ్రీపాద కీలకం





మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం

ఈ మూడింట్లో నిర్మాణ,నిర్వహణ లోపాలు ఉన్నాయి

కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే

అల్లుడు స్వాతిముత్యం..మామ ఆణిముత్యం అంటూ సెటైర్లు

వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే

**హైదరాబాద్,ఆగస్ట్28:** గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి వరదప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం శ్రీపాద ఎల్లంల్లిని పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో మిగతా2లో...

# ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

### చర్యలు తప్పవని హెచ్చరించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఆగస్ట్28:** ఉద్యోగులు తరచూ ఆలస్యంగా విధులకు రావడంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో తన మంత్రిత్వ శాఖ పరిధిలోని శాఖలు మరియు కార్పోరేషన్ల ఉద్యోగుల హాజరుపై మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఉదయం 10.40 వరకు కూడా తమ విధులకు హాజరుకాక పోవడంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరుకాని ఉద్యోగుల నుండి వివరణ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి ఉద్యోగులంతా ఉదయం 10.30 గంటలకు వరకు విధులకు హాజరుకావాలని, హాజరుకాని ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మిగతా2లో...



# విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన

**హైదరాబాద్,ఆగస్ట్28:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 13 జిల్లాల్లో పాఠ శాలలకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. మిగతా2లో...

# 20 ఏళ్లలో ఎప్పుడూ ఇంతటి వర్షం చూడలేదు

- సిద్దిపేటలో భారీ వర్షంతో కాలనీల్లోకి నీరు
- ముంపు ప్రాంతాల్లో హరీష్ రావు పర్యటన



**సిద్ది పేట,ఆగస్టు 28:** గత 20 సంవత్సరాలలో సిద్ది పేటలో ఇలాంటి వర్షం ఎప్పుడు పడలేదని బిఆర్ఎస్ సిద్ది పేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలో కురిసిన వర్షాలకు కోమటి చెరువు నాల వరద ఉధృతికి గురైన ముంపు ప్రాంతాలు శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయి లో పర్యటించి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను, మున్సిపల్ మిగతా2లో...

# అల్పపీడనంతో అతలాకుతలం

కామారెడ్డి,మెదక్ జిల్లాల్లో తీరని నష్టం

రోడ్లు, కల్వర్లుకు గండ్లు..రాకపోకలు అంతరాయం

నీట మునిగిన దాదపు అన్ని పంటలు

ఊళ్లన్నీ చెరువుల్లా మారడంతో ప్రజల అవస్థలు

డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాల అందచేత

ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు

ఉమ్మడి జిల్లాలో భారీ వర్షంతో జలమయం

రెండ్రోజులు పాటు విద్యాసంస్థలకు సెలవులు

అసవరమైతే తప్ప బయటకు రావద్దన్న కలెక్టర్



**నిజామాబాద్, ఆగస్టు 28 :** అల్ప పీడన ప్రభావం నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను భారీ వర్షం అతలాకుతలం చేసింది. రెండు రోజుల పాటు ఏకధాటిగా కురుస్తూనే ఉంది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. ఈ క్రమంల పాఠశాలలకు ప్రభుత్వం సెలవు మిగతా2లో...

# విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు


### - హైదరాబాద్ హైటెక్ సిటీ తరహాలో రూపకల్పన




**అమరావతి,ఆగస్టు 28 :** విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసింది. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ తరహాలో విశాఖలోని మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) హబ్‌ల ఏర్పాటుకు అందులో చోటు- కల్పించను ంది. డీప్ -టె-క్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తు న్న ప్రభుత్వం.. వాటిని అందిపు చ్చుకోవడానికి ఈ డేటా సిటీపై ప్రత్యేక దృష్టి మిగతా2లో...

## సహాయక చర్యలకు
# హెలికాప్టర్లు

### ఆర్మీ హెలికాప్టర్లు పంపాలని బండి ఆదేశం



**కరీంనగర్, ఆగస్టు 28 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షా లకు పలు జిల్లాలు అతలాకుతలం అవుతు న్నాయి. భారీ వర్షాల కారణంగా లోతట్టు- ప్రాంతాల ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలో వరదల్లో ఉన్నవారిని రక్షించడానికి రాష్ట్రానికి మూడు ఆర్మీ హెలికాప్టర్లు రావాల్సి ఉంది. హెలికాప్టర్లు ఎంత కు రాకపోయే సరికి రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. హెలికాప్టర్లను మిగతా2లో...

## సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో
# కెటిఆర్ పర్యటన

వరదనష్టంపై ఆరా తీసిన బిఆర్ఎస్ నేత

రేవంత్ నీరో చక్రవర్తి అంటూ విమర్శలు




**సిరిసిల్ల, ఆగస్టు 28 :** భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇంత అవస్థలు పడుతుంటే సిఎం రేవంత్ రెడ్డికి పట్టింపులే నట్లుగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. దోమకొండ చెరువు తెగిపోయి కామారెడ్డి రాకపోకలు నిలిచిపో యా యని అన్నారు. కెటిఆర్ సిరిసిల్లలో మీడియాతో మాట్లా డుతూ.. రోమ్ నగరం తగలపడు తుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించి నట్లుగా ఉందని, వరదలు ముంచెత్తు తుంటే మూసీ సుందరీకరణ గురించి, ఒలింపిక్స్ క్రీడల గురించి సమీక్ష చేస్తున్నారని ఎద్దేవా మిగతా2లో...

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 85
Friday,august,29,2025
శుక్రవారం,
ఆగష్టు 29, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

(మొదటి పేజీ తరువాయి)

సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో ఏపీ ప్రభుత్వం పొందుపరచనుంది. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరాలున్నాయనే అంశాన్ని క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే పథకాలను రీ-డిజైన్ చేసే అంశాన్నీ పరిశీలిద్దామని సీఎం చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు పెరగాలని వాటిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించామని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం కార్డుల్లో ఫ్యామిలీలను విభజించుకుంటున్నారంటూ సీఎం వ్యాఖ్యానించారు. కుటుంబం ఉమ్మడిగా ఉన్న సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యామిలీ కార్డులకు రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

నల్లగొండ, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, సిరిసిల్ల,కామారెడ్డి, మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయకు రాకూడదని అధికారులు సూచించారు. వర్ష ప్రభావం కారణంగా కామారెడ్డి జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు ఆగస్టు 29, 30 వరకు సెలవులు ప్రకటించినట్లు- ప్రభుత్వం తెలిపింది. భారీ వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సెలవులను మరో రెండు రోజులు పొడిగించింది. అందువల్ల పాఠశాలలు, కళాశాలలు బంద్ కానున్నాయి.సిద్దిపేట జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంతో కామారెడ్డి, మెదక్ జిల్లాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

# అల్పపీడనంతో అతలాకుతలం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించింది. రెండు రోజుల పాలు సెలవులు ప్రకటించారు. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కామారెడ్డి పట్టణం నీట మునిగింది. లోతట్టు- ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరింది. దీంతో జిల్లా జలదిగ్బంధనంలో ఉంది. అలాగే నిజామాబాద్ నుంచి హైదరాబాద్ కు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధాన రహదారులన్నీ జలమయ మయ్యాయి. ఉరుములు, మెరుపులతో మొదలైన వర్షం క్రమంగా భారీ వర్షంగా మారింది. దీంతో నగరం దాదాపు జలమయం అయింది. దీంతో భారీగా వరద నీరు చేరి రోడ్లు చెరువులను తలపించాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి భారీగా ట్రాఫిక్ స్తంభించింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలిచిపోవడంతో బయటకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు- పరిసర ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకురావొద్దని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. అదేవిధంగా తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో గురువారం జరగాల్సిన అన్ని పరీక్షలను అధికారులు వాయిదావేశారు. శుక్రవారం జరగాల్సిన పరీక్షలను యథాతథంగా నిర్వహిస్తామని వెల్లడించారు. శ్రీరామ్ సాగర్ కు ఎగువ నుంచి వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో ప్రాజెక్టు లోతట్లు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపరింటెండెంట్ జగదీష్ హెచ్చరికలు జారీ చేశారు.

# విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

సారించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో ఐటీ- రంగం అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంది. ఐటీ- మంత్రి లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా 'డేటా సిటీ-' రూపుదిద్దుకోనుంది. విశాఖకు వచ్చే ఐటీ- ఆధారిత కంపెనీలకు డేటా సిటీ-ని కేంద్రంగా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. విశాఖలో 6 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటును ధ్రువీకరిస్తూ ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. దీనిపై కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా అధికారికంగా నిర్ధరించింది. ఒక గిగావాట్ సామర్థ్యంతో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో నిర్మాణం కానుంది. గ్రీన్ ఎనర్జీ వినియోగంతో గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ద్వారా విశాఖలో ఈ కేంద్రం ఏర్పాటు-కాను

# ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులంతా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా పనిచేయాలని, రైతులకు కావాల్సిన టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని, పంటలు తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. యూరియా పరిస్థితులపై సమీక్ష నిర్వహించిన మంత్రి.. రాష్ట్రానికి వస్తున్న యూరియాను డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాల వారిగా కేటాయించాలని, అలాగే నిన్న జిల్లాలలో కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం వివరాలు త్వరగా సేకరించాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపిని ఆదేశించారు.

# 20 ఏళ్లలో ఎప్పుడూ ఇంతటి వర్షం చూడలేదు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను హరీష్ రావు ఆదేశించారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. తొగుట మండలంలో 20 సెంటీమీటర్ల వర్షం పడి ప్రజలు ఇబ్బంది పడ్డారని బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ.. భారీ వర్షం వల్ల సిద్దిపేటలో పలు కాలనీలు జలమయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేటలో వచ్చిన వరదను తగ్గించడానికి నర్సాపూర్ చెరువుకు ఒక మీటర్ తొలిగించామని, నర్సాపూర్ చెరువు నీటిని శనిగరం వాగు, మందపల్లి వాగు వైపు నీళ్లు మళ్లించామని తెలియజేశారు. భవిష్యత్తులో వరద వచ్చినపుడు ఎలా చర్యలు చేపట్టాలో ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు చేయాలని సూచించడం

# గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

(మొదటి పేజీ తరువాయి)

లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ- సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకుముందు కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.సిఎం, ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నుంచి కామారెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బయలు దేరారు. కామారెడ్డిలో ముంపు పరిస్థితులను పరిశీలించారు. 3 బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోత క్షేమం కాదని ఎన్డీఎస్ఏ చెప్పిందని, నిర్మాణం, నిర్వహణలో లోపం ఉందని నిపుణుల కమిటీ- చెప్పిందని అన్నారు. నీరు నిల్వ చేశాక మొత్తం కూలిపోతే.. గ్రామాలు కొట్టు-కు పోతాయని, కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# వర్ష నష్టాలపై ప్రాథమిక అంచనా వేయండి

- నష్టాలపై నివేదికలు వెంటనే అందచుయండి
- సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ సూచన

హైదరాబాద్,ఆగస్ట్28: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు సంబంధిత శాఖల కార్యదర్శులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవలన జరిగిన నష్టాలపై వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు రాహుల్ బొజ్జ, రఘునందన్ రావు, శ్రీధర్ , పోలీస్ శాఖ ఉప మరియు అడిషనల్ డీజీ మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాలు అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు- ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ ప్రాథమిక నివేదికలతో పాటు- జరిగిన నష్టాలను తెలియచేసే ఫోటోలు,వీడియో క్లిప్పింగులు, పత్రిక క్లిప్పింగులు కూడా జతపర్చాలని సి.ఎస్ పేర్కొన్నారు. వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత జిల్లా కలెక్టర్లు నష్టాలపై పంపిన ఈ ప్రాథమిక నివేదికలను సంకలనం చేయాలని విపత్తుల నిర్వహణ శాఖ కు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరించాలని రామకృష్ణారావు ఆదేశించారు. వర్షాలు మరికొన్ని రోజులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటు-ంబాలకు నిబంధనలను అనుసరించి ఎక్స్ గ్రేషియా ను అందచేయాలని అన్నారు.గౌరవ ముఖ్యమంత్రివర్యులు పూర్తి స్థాయిలో సమీక్షించనున్నందున సంబంధిత శాఖలన్ని వివరాలతో, తీసుకున్న చర్యల నివేదికలతో సిద్ధంగా ఉండాలని కోరారు.

# సహాయక చర్యలకు హెలికాప్టర్లు

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధం చేసినట్లు- కేంద్ర రక్షణ శాఖ అధికారులు చెప్పారని తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో బాధిత ప్రాంతాలకు చాపర్లు రావడంలో ఆలస్య మవుతోందని వివరించారు. ప్రత్యామ్నాయ స్టేషన్ల నుంచి చాపర్లను రప్పించేందుకు చర్యలు చేపడుతు న్నట్లు పేర్కొన్నారు. నాందెడ్, బీదర్ స్టేషన్ల నుంచి చాపర్లను పంపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు బండి సంజయ్ స్పష్టం చేశారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పీ, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తీసుకుని చర్యలు చేపట్టాలన్నారు. సహాయక చర్యలకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ టీ-ంలు నిమగ్నమయ్యాయని ఆయన చెప్పుకొచ్చారు. వీలైనంత తొందరగా చాపర్లను పంపాలని కేంద్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కోరారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముప్పు ప్రాంతాల వారిని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఎదురైతే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని బండి సంజయ్ సూచిస్తున్నారు. తెలంగాణకు ఆర్మీ హెలికాప్టర్ల రాక ఆలస్యంపై రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోన్ చేశారు. తెలంగాణకు మూడు హెలికాప్టర్లను రెడీగా ఉంచామని కేంద్ర రక్షణ శాఖ అధికారులు తెలియజేశారు. ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం అనుకూలించక పోవడంతో బాధిత ప్రాంతాలకు చాపర్ల రాక ఆలస్యమవుతోందని అధికారులు వివరించారు.ప్రత్యామ్నాయ స్టేషన్ల నుండి చాపర్లను రప్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. నాందేడ్, బీదర్ స్టేషన్ల నుండి చాపర్లను పంపేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పి, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని బండి సంజయ్ చెప్పారు.


# సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో కెటిఆర్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. గతంలో ఖమ్మంలో వరదలు వస్తే కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని, రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పనిచేయక పోయినా.. అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని కెటిఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణపై సమీక్షనా.. అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. సిరిసిల్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం కేటీ-ఆర్ మీడియాతో మాట్లాడారు. రాబోయే నాలుగు రోజుల పాటు- వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది. ప్రస్తుతం పంట నష్టం ఎంత జరిగింది..? ఆస్తి, ప్రాణ నష్టం ఎంత జరిగింది..? ఎంత మంది విపత్తుల్లో ఉన్నారు..? అని చూడడం ముఖ్యమా అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో వరదలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు హెలికాప్టర్‌లను పంపి సామాన్యుల ప్రాణాలను కాపాడడం జరిగింది. ఇవాళ మన రాష్ట్రానికి చెందిన హెలికాప్టర్లు బీహార్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నాయి. ఇంకా ఎక్కడెక్కడ్నో తిరుగుతున్నయ్ తప్ప సామాన్యులకు అందుబాటులో లేవు. ఖమ్మంలో వరదలు వస్తే పట్టించున్న నాథుడు లేడు. ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాకు హెలికాప్టర్‌ను పంపలేదు. చివరకు ఇవాళ నర్మాలలో చిక్కుకున్న ఐదుగురిని ఎన్డీఆర్ఎఫ్ హెలికాప్టర్ వచ్చి కాపాడింది. ఒక వ్యక్తి వరదలో కొట్టుకుపోయాడు. కొంత ఆస్తి నష్టం, పంట నష్టం కూడా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోయేది. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఎక్కడైతే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి. ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. కూలిపోయిన ఇండ్లకు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మా నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటిస్తూ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని కేటీ-ఆర్ పేర్కొన్నారు. వరద బాధితులకు ఆహారం, వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేస్తాం. రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానని కేటీఆర్ తెలిపారు.

# కామారెడ్డి వరద ప్రాంతాల్లో మంత్రి సీతక్క పర్యటన

- స్థానిక ప్రజలతో మాట్లాడి పరిస్థితి సమీక్ష
- బాధితులకు తక్షణ సాయం అందించాలని ఆదేశం



కామారెడ్డి,ఆగస్ట్28: జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండి ప్రతి కుటుంబానికి అవసరమైన సాయం అందించాలన్నారు. ఈ పర్యటనలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. వరుసగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా ముంపునకు గురైన కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీని మంత్రి స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో రవాణా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ప్రభుత్వం, అధికారుల అప్రమత్తత వల్ల ప్రాణనష్టాన్ని నివారించగలిగామని, వరద ముంపులో చిక్కుకున్న చాలామందిని రక్షించామనిసీఎం గారు వర్షాలు వరదల మీద వరుస సమీక్షలు నిర్వహిస్తూ మంత్రులను, అధికార యంత్రాంగాన్ని గైడ్ చేస్తున్నారన్నారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా

# ఉట్కూర్ మండలం పరిధిలో గ్రామాలలో కొలువుదీరిన గణనాథులు





**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:** ఉట్కూర్ మండలం బిజ్వార్, కొత్తపల్లి లో వినాయక చవితి సందర్భంగా వాడవాడలో గణనాథులను దేవాలయాలలో మరియు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేసి ప్రసాదాలు వితరణ చేశారు.శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి మాత సన్నిధిలో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపయ్యకు మీదిగేరి హిమ రమేష్ దంపతులు తొలిపూజ చేశారు. తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి గ్రామ పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి గ్రామ చెరువులో మరియు కృష్ణా నదిలో నిమర్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో పూజారి వేణుగోపాల్ చారి, దొరోల్ల కృష్ణయ్య, హెచ్.నర్సింహా,రాఘవేంద్ర,మహేష్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి.

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



**తేదీ, ఆగస్టు, 28, 2025-నమస్తే భరత్, ప్రతినిధి):**నిర్మల్:-జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడిన కలెక్టర్, అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుండి బయటకు రాకూడదని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్నవారు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబరు 9100577132 ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ప్రాజెక్టులు, చెరువులు పూర్తిస్థాయిలో నిండిపోవడంతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ప్రజలు లోతట్టు పరిసరాలకు వెళ్లరాదని, మత్స్య కారులు, పశు కాపరులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న ప్రాంతాల్లో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. లక్ష్మణచందా మండలంలోని మునిపల్లి గ్రామంలో వాగు అవతలి వైపు చిక్కుకుపోయిన శంకర్ అనే పశువుల కాపరిని ఎన్డీఆర్ఎఫ్ బృందాల సహకారంతో సురక్షితంగా రక్షించగలిగామని కలెక్టర్ వివరించారు. జిల్లా ప్రజలంతా సురక్షితంగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతున్నారని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద క్రమేపీ పెరుగుతున్న గోదావరి నది నీటి ప్రవాహం**

**అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 28)** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది.కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలియజేశారు.అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు.ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు.ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు,వాగులు,వంకల వద్దకు వీడియోల కోసం,సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

# ఆక్స్ఫర్డ్ హై స్కూల్ లో డిస్టిక్ లెవెల్ కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ

**టోర్నమెంట్ బ్రోచర్లు ను ఆవిష్కరించిన ఆక్స్ఫర్డ్ హైస్కూల్ కరస్పాండెంట్ మహ్మద్ రిజ్వాన్**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్28:**రంగారెడ్డి జిల్లా షాద్నగర్ : సెప్టెంబర్ 14 వ తేదీన మాస్టర్ బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించనున్న డిస్టిక్ లెవెల్ కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఆక్స్ఫర్డ్ హైస్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ రిజ్వాన్ వారి చేతుల మీదుగా టోర్నమెంట్ బ్రోచర్ని ఆవిష్కరించారు. అనంతరం బాలరాజ్ మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఈ కుంగ్ ఫు కరాటే పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభను కనబరచాలని, పోటీలకు సిద్ధం కావాలని, ఆత్మస్థైర్యం, శారీరక పట్టుత్వం, మానసిక ప్రశాంతతకు ఈ విద్యలు నేర్చుకోవడం విద్యార్థులకు అత్యంత అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ పవర్ కుంగ్ ఫు మాస్టర్ నంది అవార్డు గ్రహీత అహ్మద్ ఖాన్ ( బ్రూస్ లీ ),కుంగ్ ఫు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రం శేఖర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులు అయినా సందర్బంగా మక్తల్ అసెంబ్లీ కార్యాలయంలో సంబరాలు





**నమస్తే భారత్,,28/8/2025/నారాయణపేట జిల్లా:**గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది ఇబ్రం శేఖర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జుట్ల నరేందర్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవి నరసింహ మాట్లాడుతూ భారతదేశంలోనే అన్ని రాష్ట్రాలకు సమన్యాయం చేకూరుస్తూ తెలంగాణ రాష్ట్రానికి ఒక డైనమిక్ లీడర్ ని భేంజి కుమారి మాయావతి గారి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర అధ్యక్షులు నియామకం జరిగింది ఈ నియామకం లో బహుజన సమాజ్ పార్టీకి అనేక సార్లు అనేక పదవులు నిర్వహించిన యాంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఇబ్రం శేఖర్ గారిని నియమించ డం జరిగింది అని అన్నారు అనంతరం మీడియా పరంగా ఇబ్రం శేఖర్ కు అభినందనలు తెలుపుతూ కేక్ కాట్ చేసి అందరు తిన్పించుకోవడం జరిగింది అనంతరం బెహంజి కుమారి మాయావతి గారి నాయకత్వం వర్ధిల్లాలి అని ఇబ్రం శేఖర్ నాయకత్వం వర్ధిల్లాలి అని బహుజన సమాజ్ పార్టీ జిందాబాద్ అని అన్నారు అలాగే బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ కోశాధికారి మల్లికార్జున మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్నది ఏకైక పార్టీని బహుజన సమాజ్ పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమం లో మక్తల్ పట్టణం అధ్యక్షులు జి లక్ష్మన్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ గ్రామంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**హనుమాన్ దేవాలయంలో వెలసిన గణపతి**



**షాద్ నగర్(నమస్తే భారత్) ఆగస్టు 28:**రాయికల్ గ్రామంలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో వినాయక చవితి సందర్భంగా మహోత్సవ వాతావరణం నెలకొంది. ఆలయ కార్యకర్తలు, గ్రామ భక్తులు కలిసి ఆలయ పూజారి ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుని ప్రతిష్ఠ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఉదయాన్నే పూజా కైంకర్యాలతో ప్రారంభమైన ఈ వేడుకలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. చిన్నా - పెద్దా తేడా లేకుండా అందరూ గణనాథుని ఆశీస్సులు పొందుతూ కుటుంబ సుఖసంతోషాలు, గ్రామ సమృద్ధి, శాంతి కోసం పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి గణపయ్య యొక్క విశిష్టత మరియు చారిత్రక ప్రాధాన్యత గురించి వివరించారు. పురాణాల ప్రకారం విఘ్నేశ్వరుడు తొలగించే విఘ్నాలను దూరం చేసి, కొత్త ఆరంభాలకు మంగళకారకుడిగా నిలుస్తారని ఆయన గుర్తు చేశారు. పార్వతీ దేవి స్వయంగా మట్టితో గణనాథుని సృష్టించి, ఆ తరువాత సమస్త లోకాల ఆరాధ్యుడిగా నిలిచిన విషయాన్ని భక్తులకు వివరించారు.వినాయక చవితి సందర్భంగా ప్రతి ఇంటిలో గణనాథుని ప్రతిష్ఠించడం పూర్వకాలం నుండి కొనసాగుతున్న ఆచారమని, ఈ పూజ వల్ల కుటుంబాల్లో ఐకమత్యం, ఆనందం కలుగుతుందని కూడా ఆయన స్పష్టం చేశారు.గ్రామస్తులు, ఆలయ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనడం వల్ల రాయికల్ గ్రామం మొత్తం ఒక ఆధ్యాత్మిక క్షేత్రంలా మారింది. గణనాథుని ఆశీస్సులతో గ్రామం మరింత అభివృద్ధి చెందాలని అందరూ కోరుకున్నారు.

# ఏరియా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జి.ఎం తో సమావేశం : ఐఎన్టియుసి



**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 28)**కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం నందు నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీలో ఏరియాలో ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని జిఎం శాలెం రాజు మరియు ఏరియా అధికార బృందంతో ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టీయూసీ బృందం సమావేశంలో పాల్గొన్నారు. ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు రుద్రంపూర్ సివిల్ డిపార్ట్మెంట్లో క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని , జే.వి.ఆర్ ఓసి లో డీజిల్ ట్యాంకర్లు స్టోర్ కు వెళ్లే మార్గం ఏర్పాటు , పి.వి.ఎన్ కాలనీలో సీసీ కెమెరాలు , మెయిన్ డోర్లకు కొత్త లాకింగ్ సదుపాయం ఏర్పాటు , జే.వి.ఆర్ ఓసి లో డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను జీ.కే ఓసి కి పంపించాలని , నూతనంగా కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగంలో చేరే పిల్లలని ఏరియా వీ.టీ.సీ లోనే ట్రైనింగ్ ఇప్పించాలని , ఏరియా వర్క్ షాప్ లో క్యాంటీన్ , స్టేజ్ ఏర్పాటు , మ్యాన్ వే దగ్గర షెడ్ నిర్మాణం , అత్యధికంగా కోల్ డిస్పాచ్ చేసిన జె.వి.ఆర్ సిహెచ్పి ఉద్యోగులకు స్పెషల్ గిఫ్ట్ ఇవ్వాలని , ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఫోర్ మెన్లు , ఇతర డెసిగ్నేషన్లకు సంబంధించిన ఉద్యోగులకు యాక్టింగ్ బత్యం చెల్లించాలని , కొత్తగూడెం నుండి సత్తుపల్లి వెళ్లే ఉద్యోగులకు ప్రగతి వనం వద్ద వెహికల్ షెడ్ ఏర్పాటు చేయాలని , రుద్రంపూర్ డిస్పెన్సరీలో ఉద్యోగులకు ష్లేడే లు ఇప్పించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఉద్యోగుల ఇతర సమస్యలపై జి.ఎం తో చర్చించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జి.ఎం శాలెం రాజు సానుకూలంగా స్పందించారని కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఒక ప్రకటనలో తెలిపారు

# సుజాతానగర్ మండలం గరీబుపేట ZPHS స్కూల్ లో ప్రధానోపాధ్యాయురాలు లీలా రామ్దాస్ అద్వర్యం లో ,శ్రీ కామిశెట్టి. ప్రసాద్ రావు పదవి విరమణ కార్యక్రమం..

**కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్...**





**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 28)**ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతానగర్ మండలం గరీబుపేట జిల్లా పరిషత్ స్కూల్ లో ప్రధానోపాధ్యాయురాలు లీలా రామ్దాస్ గారి అద్వర్యం లో, జహంగీర్ గారి అధ్యక్షతన వివిధ స్కూల్ లో 35 సంవత్సరాలనుండి విద్యా బోధన చేస్తున్న ఫిజికల్ సైన్స్ టీచర్ శ్రీ కామిశెట్టి. ప్రసాద్ రావు గారి పదవి విరమణ కార్యక్రమం లో రజాక్ పాల్గొని , వారు చేసిన విశిష్ట సేవను గుర్తు చేస్తూ, ప్రసాదరావు గారు పనిచేసిన అన్నీ చోట్ల, పాఠశాల అభివృద్ధి కి , విద్యార్థుల అభివృద్ధి కి ఎంతో క్రుషి చేసారు అని తెలిపారు. ఉపాధ్యాయ సంఘం లో కుడ క్రియాశీల పాత్ర పోషించారు అని తెలిపి, వారిని శాలువాతో సన్మానించిన కొత్తగూడెం సింగరేణి ఏరియా INTUC వైస్ ప్రెసిడెంట్ ఎండి . రజాక్ ,ఈ కార్యక్రమం లో INTUC నాయకులు పోషం .శ్రీనివాస్ ,గుడివాడ.సీతారామరాజు,మాజీ ఎంపీటీసీ భద్రం,మండల ఓబీసీ అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బీరెల్లి భద్రం,లింగామల్లు, తిరుపతి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కసనబోయిన రామ్మూర్తి, కళ్యాణ్, వెంకటేష్,గ్రామస్థులు ,మరియు ఉపాధ్యయిని ఉపాధ్యయులు పాల్గొన్నారు,

# అదనపు ఆదాయం ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్ : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.







**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 28)** జిల్లా లో ప్రజలకు అదనపు ఆదాయం మరియు ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్ ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం బూర్గం పహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ పరిధి లోని కెనాల్ పక్కన ఉన్న నీటిపారుదల శాఖ భూమిలో నూతనంగా ఏర్పాటు చేయు మోడల్ డెమో ఫామ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ డెమో ఫామ్ ను ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే దానిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ డెమో ఫామ్ లో కూరగాయల సాగు, మట్టితో ఇటుకల తయారీ యూనిట్, వెదురు మరియు వాక్కాయ కంచె, క్వాయిల్ యూనిట్ షెడ్ మరియు సోలార్ డ్రైవర్ ఏర్పాటు చేయడంతో పాటు మునగ చెట్లు పెంచే విధంగా ప్రణాళికలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ మోడల్ డెమో ఫామ్ ద్వారా రైతులకు మాత్రమే కాకుండా మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు కలగడం, సరికొత్త వ్యవసాయ పద్ధతులు పరిచయం కావడం ద్వారా అదనపు ఆదాయ వనరులు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి ఎన్ ప్రసాద్, ఆర్ ఐ నరసింహారావు, ఎస్సార్ఎల్పి ఏఈ సందీప్, ఎంపీ ఓ బాలయ్య, ఏపీఓ విజయలక్ష్మి, ఏపీఎం హేమంతిని, పంచాయతీ సెక్రెటరీ భవాని, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 85
Friday,august,29,2025
శుక్రవారం,
ఆగస్టు 29, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# ఇసుక కొరతను అధిగమించి ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.





**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్:**ఇసుక కొరతను అధిగమించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. వర్షాలు పడక ముందే ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించాల్సి ఉండేదని, కానీ ఇప్పుడు వర్షాలు కురుస్తుండటంతో నిర్మాణాలకు ఆటంకంగా మారుతుందన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ నర్వ మండలంలోని రాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణం ఇంకా బేస్ మెంట్ దశలోనే ఉండటం చూసి వెంటనే మిగతా నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని లబ్ధిదారురాలికి సూచించారు. ఇసుక లేకవడంతో నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని, గ్రామంలో మిగతా ఇండ్ల నిర్మాణాలకు కూడా ఇదే సమస్య ఉందని లబ్ధిదారులు కలెక్టర్ కు తెలపగా.. ఇసుక సమస్య ఎందుకు ఏర్పడిందని తహసిల్దార్ మల్లారెడ్డిని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా మక్తల్, మాగనూరు ఇసుక రీచ్ ల నుంచి ఇసుక ను తరలించడం వీలు కావడం లేదని, రాంపూర్ గ్రామానికే కాకుండా మండలంలో మిగతా గ్రామాలలో ఇదే పరిస్థితి ఉందని తహసిల్దార్ తెలిపారు. ఇండ్లు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి ఉండేది కాదని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఎక్కడైనా ఇసుక ఉంటే నర్వ మండల కేంద్రంలో ఒకచోట డంప్ చేసి అవసరాన్ని బట్టి ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుకను సరఫరా చేయాలని ఆమె సూచించారు. మండలానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయని, ప్రస్తుత పరిస్థితి ఏమిటని ఎంపీడీఓ శ్రీనివాస్ ను ప్రశ్నించగా, మొత్తం 308 ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 130 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, నిర్మాణాలలో మండలం మొత్తం 21 శాతం నమోదు ఉందని ఎంపీడీవో తెలిపారు. మండలంలో దాదాపు 70 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమే కాలేదని చెప్పడంతో అలాంటి వాటిని రద్దు చేయాలని కలెక్టర్ సూచించారు. ఫైలెట్ గ్రామమైన బెక్కర పల్లి లో ఇండ్ల నిర్మాణాలు చురుగ్గా కొనసాగుతున్నాయని ఎంపీడీఓ తెలపడంతో మిగతా గ్రామాలలో కూడా లబ్ధిదారులు తొందరగా ఇండ్లు నిర్మించుకునేలా వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో రూ.11 లక్షల వ్యయంతో కొనసాగుతున్న భవిత కేంద్ర నిర్మాణ పనులను పరిశీలించారు. ఆ పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. యూనిఫామ్ లు అందరికి వచ్చాయా? మధ్యాహ్న భోజనం బాగుంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కాగా పాఠశాల అప్ గ్రేడ్ అయినా కూడా పూర్తి స్థాయిలో ఉపాధ్యాయుల భర్తీ లేదని, 62 మంది విద్యార్థుల సంఖ్యకు కేవలం ముగ్గురే ఉపాధ్యాయులం ఉన్నామని, అందులో ఒక ఉపాధ్యాయిని మెటర్నిటీ సెలవులో ఉందని పాఠశాల ఉపాధ్యాయుడు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఆమె డిఇఓ తో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆ తర్వాత పాఠశాల ఆవరణలోనే ఉన్న అంగన్ వాడీ కేంద్రానికి వెళ్లిన కలెక్టర్ కేంద్రంలో చిన్నారులు గర్భిణీలు, బాలింతల వివరాలను తెలుసుకున్నారు. వంటగదిని చూశారు. అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులకు కుర్చీలు లేకపోవడం చూసి టీచర్ ను అడిగారు. భవనం చాలా చిన్నగా ఉందని కుర్చీలు రాలేదని, గ్రామ జనాభా, చిన్నారుల సంఖ్య కు అనుగుణంగా గ్రామానికి అదనంగా మరో అంగన్ వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలని ఆ టీచర్ కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కేంద్రంలో ఉన్న చిన్నారుల అభ్యాసన సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పండుగలు జరుపుకొనే విధానంలో మార్పు ఎందుకు వచ్చిందో ఆలోచించండి

భారత దేశంలో ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత మరియు భవిష్యత్తు తరాలవారు సన్మార్గంలో నడుచుకొనుటకు ఒక సందేశం ఆయా పండుగలలో దాగి ఉంది.కానీ నేడు అన్ని రకాల పండుగలను వాతావరణం కాలుష్యం చేసినట్లు పండుగల యొక్క ప్రత్యేకతలను పక్కదారి పట్టించి మన సంస్కృతికి,సంప్రదాయాలకు దేశ వ్యాప్తంగా చెడ్డపేరు తెచ్చే విధంగా కొందరు ప్రవర్తిస్తున్నారు.భక్తి,దేశ భక్తి విషయంలో ఇలా చేయడం సభ్య సమాజానికి మంచిది కాదు.నిన్న వినాయక చవితి సందర్భంగా చాలా ప్రాంతాలలో గణపయ్య కు పంచాంగం ప్రకారం కాకుండా వారివారి ఇష్టం వచ్చినట్లు ప్రతిష్టాపన చేశారు.తొమ్మిదవ రోజు మరి భయంకరంగా నిమర్జనం చేయాలని ఆలోచిస్తున్నారు. ఇలా చేయడం వలన హిందూ ధర్మానికి మరియు సంస్కృతికి చెడ్డ పేరు వస్తుందని ఆయా దేవుళ్ళు,దేవతలు బాధపడుతున్నారు.కానీ అది మనకు అర్థం కాదు.మన పూర్వీకులు మనకు గణపయ్య పండుగను దేశ ఐక్యత కోసం ప్రారంభిస్తే నేడు అందరూ ఆ వేడుకను ఒకరొక్కరు ఒక విధంగా నిర్వహిస్తూ సభ్య సమాజం నిందించే విధంగా చేస్తున్నారు.ఇప్పటికైనా మనం మేల్కొక పోతే మన సంస్కృతి ,సంప్రదాయాలు నాశనం అవుతారు. ముఖ్యంగా గ్రామాలలో ఉన్న యువతలో చాలా మార్పు రావాలి.వారు చేసే పని కుటుంబ సభ్యులకు,ఇతరులకు మేలు చేయకపోయినా సరే ,కీడు కలిగించే విధంగా ఉండవద్దు అని ప్రతి ఒక్కరం చెప్పాలి.నాకెందుకులే అని అనుకోని మౌనంగా ఉంటే మహమ్మారి గా మారి అందరికీ ఇబ్బంది కల్గిస్తుంది. కావున ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు,మేధావువు, విద్యావంతులు మరియు అందరూ ఎవరికి వారే బాధ్యత తీసుకొని మన పండుగలు,ఉత్సవాలు సంప్రదాయంగా నిర్వహించే విధంగా కృషి చేయాలి. లేకపోతే ఆ పండుగల వలన మన ఇంటికి,గ్రామానికి మరియు సమాజానికి ఇబ్బంది కలుగుతుంది. పండుగల ద్వారా మన పెద్దలు మనకు చెప్పిన సందేశాలు, జరుపుకొనే పద్ధతులు కాలగర్భంలో కలసి పోయి ఇవే పండుగలు చేసే పద్ధతులు అనుకొనే ప్రమాదం ఉంది . వినాయక చవితి వేడుకలు మరియు అన్ని రకాల పండుగలు జరుపుకొనే మనం ఒక్కసారి పండుగలు ఎందుకు జరుపుకోవాలి ,అవి ఏమి సందేశం ఇచ్చాయి,మనం పండుగలు జరుపుకొనే విధానంలో మార్పు ఎందుకు వచ్చిందో ఆలోచించి అందరూ సంతోష పడేటట్లు జరుపుకున్నపుడే మన పెద్దలు అనుకున్న ఆశయాలు నెరవేరుతాయని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా అన్నారు.



# బిఆర్ ఎస్ పార్టీ ని వీడి భారతీయ జనతా పార్టీ లో చేరిన ఎండి ఆరీఫ్

### ఆయన తో పాటు సుమారు 250 మంది అనుచరులతో బిజెపి లో చేరిక





**నమస్తే భారత్ ఆగస్టు 28 తలకొండ పల్లి :**రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన ఎండి ఆరీఫ్. బి ఆర్ ఎస్ పార్టీని వీడి ఆయన అనుచరులతో సుమారు 250 మందితో. జాతీయ మాజీ బీసీ కమిషన్ నెంబర్ తల్లోజు ఆచారి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. పార్టీలో చేరే వారికి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించిన తల్లోజు ఆచారి.ఈ సందర్భంగా మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి గారు మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీ కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సమన్వయం చేస్తూ అందరి సంక్షేమమే గేయంగా పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. భారతీయ జనతా పార్టీ అన్ని వర్గాల కు అందిస్తున్న సంక్షేమ పథకాలు. ప్రపంచంలోనే భారత దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం. చేసినటువంటి మోడీ పరిపాలన.నచ్చి ఈరోజు బిఆర్ఎస్ పార్టీని వీడి సుమారు 250 మంది ఆయన అనుచరులతో. భారతీయ జనతా పార్టీలో చేరిన ఎండి ఆరీఫ్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజులలో తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేసి కార్యకర్తలని గెలిపించుకుంటుందని పార్టీ కార్యకర్తలకు భరోసానిచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి 420 లాగా మిగిలిపోయిందని ఘాటుగా విమర్శించారు. ఎన్నికలలో దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత బలుగు. బలహీనవర్గాలని గాలికి వదిలేసిన. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం గాలి మోటర్ లో హైదరాబాద్.నుండి ఢిల్లీ ప్రయాణం చేస్తున్నాడు. తప్ప రాష్ట్రానికి ఎలాంటి అభివృద్ధి నిధులు తీసుకురాలేదని విమర్శించారు. వృద్ధులకు వికలాంగులకు పెంచుతానన్న పింఛన్లు ఇంతవరకు పెంచకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు వృద్ధులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు.


# జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్ స్పష్టం చేశారు

**తేదీ, ఆగస్టు, 28, 2025-(నమస్తే భరత్ ప్రతినిధి)**నిర్మల్: -జిల్లాలో గురువారం రాత్రి ఆయన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా పట్టణంలోని బోయవాడలో పర్యటించి, వర్షపు నీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలతో మాట్లాడారు. ఇండ్ల లోకి నీరు చేరిన కుటుంబాలకు తక్షణ సహాయం అందజేస్తామని,వరద నీటిలో బియ్యం నానిపోవడంతో వారికి బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో పరిశుభ్రత కార్యక్ర మాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మంచిర్యాల చౌరస్తా, విశ్వనాథ్‌పేట్, శాంతినగర్ సమీపంలో దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడిన ప్రత్యేక అధికారి, భవిష్యత్తులో వరద సమస్యలు రాకుండా శాశ్వత చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.అంతకుముందు అటవీ శాఖ అతిథి గృహంలో ప్రత్యేక అధికారి హరికిరణ్‌కు కలెక్టర్ స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లాలో వర్షపాతం వివరాలు, వరద పరిస్థితులు, నష్ట నివారణకు తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ ప్రత్యేక అధికారికి వివరించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్ట ర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,ఆర్డీఓ రత్నకల్యాణి, మున్సి పల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్

### డయల్-100 తో 5 మంది ప్రాణాలు, 15 పశువులను రెస్క్యూ చేసి కాపాడిన నిర్మల్ పోలీసులు







**తేదీ, 28. 08. 2025,( నమస్తే భరత్ ప్రతినిధి):** నిర్మల్ జిల్లావ్యాప్తంగా కురిసిన భారీ వర్షం కారణంగా మాదాపూర్ వాగు ఒడ్డున చిక్కుకున్న కుటుంబాన్ని పోలీసులు రెస్క్యూ చేసి రక్షించారు.సోన్ మండలం మాదాపూర్ శివారులోని ఒక మామిడి తోటలో పని చేసే కుటుంబం రాత్రి కురిసిన భారీ వర్షంతో వ్యవసాయ క్షేత్రంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. కొద్ది గంటల్లోనే వరదనీరు వేగంగా పెరగడంతో ఐదుగురు వ్యక్తులు మరియు 15 పశువులు అందులోనే చిక్కుకున్నారు.ఈ విషయం ఉదయాన్నే డయల్-100 ద్వారా తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు, సోన్ ఎస్ఐ గోపీ తన సిబ్బంది, రెస్క్యూ బృందం, NDRF సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. అతి కొద్ది సమయంలోనే పోలీసులు రక్షణ చర్యలు చేపట్టి ముగ్గురు పెద్దలను, ఇద్దరు చిన్నారులను కాపాడి సురక్షిత ప్రదేశానికి తరలించారు. అదే విధంగా 15 పశువులను కూడా కాపాడారు.ఈ ఆపరేషన్‌లో సోన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఎస్ఐ గోపీ, పోలీసు సిబ్బంది, NDRF బృందం ఉన్నారు.

## కరెంటు స్తంభాల కాడ,,,,వినాయకుల మండపాల దగ్గరజాగ్రత్తగా ఉండాలని,,లైన్స్ క్లబ్ అధ్యక్షులు,సత్య ఆంజనేయులు,,



**నమస్తే భరత్,,,,28/8/2025/నారాయణపేట** జిల్లామక్తల్, నియోజకవర్గం గ్రామ ప్రజలకు,కరెంటు స్తంభాల కాడ,చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు,వినాయక చవితి పండుగనుప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారుభారీ వర్షాలు కురుస్తున్నందువలన,జాగ్రత్తగా ఉండాలని అన్నారు,మక్తల్ నియోజకవర్గ గ్రామ ప్రజలకు,లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక చవితి శుభాకాంక్షలు,,లైన్స్ క్లబ్,అధ్యక్షులు సత్యాంజనేయులు

# ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆదివాసీ కె ఇవ్వాలి

### మేడారం సమ్మక్క పూజారి రిటైర్డ్ ఇంజనీర్ సిద్దబోయిన లక్ష్మన్ రావు డిమాండ్



**ములుగు జిల్లా నమస్తే భారత్ తేదీ, 28/08/2025 గురు వారం:**ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆదివాసీ కే ఇవ్వాలి అని ఈరోజు మేడారం కేంద్రం లో మేడారం సమ్మక్క పూజారి రిటైర్డ్ ఇంజనీర్ సిద్దబోయిన లక్ష్మన్ రావు డిమాండ్ చేశారు. సిద్దబోయిన లక్ష్మన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కు ఆదివాసీ లు ఓట్ల సమయంలో మాత్రమే గుర్తుకు వస్తారు అని మిగతా సమయంలో లంబాడి వాళ్ళు వెంబడి ఉంటారు అని ములుగు జిల్లా లో ఆదివాసీ లను అణిచివేస్తున్నారు అని ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ చైర్మన్ పదవి ఇవ్వడానికి ఒక్క ఆదివాసీ దొరకడం లేదా అని నిలదీశారు ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా గత తెరాస ప్రభుత్వం లో లంబాడి వర్గం కు చెందిన గోవింద్ నాయక్ నియమిస్తే ములుగు జిల్లా ఆదివాసీ లు ఒక్కటీ అయి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించిన ఫలితం లేకుండా మళ్ళీ లంబాడి వర్గం కె చెందిన ఇసుక వ్యాపారం చేసుకునే బానోత్ రవిచందర్ కి ఇవ్వడం ఎంతవరకు న్యాయం అని అన్నారు గ్రంథాలయం చైర్మన్ పదవి కనీసం డిగ్రీ చదివిన వారికే ఇవ్వాలి అని లంబాడి వర్గం చైర్మన్ లు ఆదివాసీ ప్రాంతం అభివృద్ధి కాకుండా అడ్డుకుంటున్నారు అని ఇది ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీ ఓడిపోయే మొదటి స్థానం ములుగు అవుతుందని హెచ్చరించారు

# జలగం శేఖర్ సేవలు వెల కట్టలేనివి



**నమస్తే భారత్ :- తొర్రూర్ :**సమాజాన్ని జాగృతం చేయడంలో జర్నలిస్టు జలగం శేఖర్ సేవలు వెలకట్టలేనివని మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.పిడిఎస్ యూ మాజీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు స్వర్గీయ జలగం సోమ శేఖర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం డివిజన్ పరిధిలోని చిన్న వంగర గ్రామంలో ఆయన స్తూపం ఎదుట ఆయా పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు, స్థానికులు ఘన నివాళులు అర్పించారు.విద్యార్థి ఉద్యమంలో, మీడియాలో శేఖర్ పాత్రను జర్నలిస్టులు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకురావడంలో శేఖర్ వంటి జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని, కుటుంబ క్షేమం వదిలి సమాజ క్షేమమే లక్ష్యంగా శేఖర్ అంకితభావంతో పనిచేసాడని కొనియాడారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనిచేశాడని గుర్తు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించాడని, విద్యారంగ సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేశాడని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో శేఖర్ తనదైన గుర్తింపు తెచ్చుకున్నాడని, అందరితో కలివిడిగా ఉండి స్నేహభావం చాటే వాడని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశాడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాకనాటి సునీల్ రెడ్డి, శ్రీరామ్ సుధీర్ కుమార్, సంజయ్ కుమార్ ,సింగల్ విండో డైరెక్టర్ జనార్దన్ రాజు,సిపిఐ ఎంఎల్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు,రిటైర్డ్ హెచ్ఎం బందు నారాయణ టిపిటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎంఎస్ భాను,ఆర్టీసీ జేఏసీ నాయకుడు ఈదురు వెంకన్న,కర్కాల మాజీ ఉప సర్పంచ్ పసులాది వెంకన్న,మాజీ విద్యార్థి సంఘం నాయకుడు రాయిశెట్టి ఉపేందర్,డాక్టర్ ధర్మారపు నాగన్న మహంకాళి మల్లేష్,వీరస్వామి, జర్నలిస్టులు .యాదగిరినాయక్ ,జిలుకర రాజు, స్నేహితులు, బంధువులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యంకు ఎమ్మెల్యే పితాని అభినందనలు

**ప్రముఖులతో కలిసి సాలువా, పుష్పగుచ్ఛంతో ఘన సత్కారం**
**చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సామాజిక వర్గానికి మరింత అభివృద్ధి**



**నమస్తే భారత్, పోడూరు, ఆగస్టు 28 :** టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాజీ మంత్రి, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, రెడ్డి అనంత కుమారి దంపతులను అభినందించారు. పలువురు ప్రముఖులు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు. ఆ చంటి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ రెడ్డి సుబ్రహ్మణ్యం తన అనుభవం, కృషితో బీసీ వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో కార్పొరేషన్ మరింత చురుకుగా పనిచేస్తుందని, సామాజిక న్యాయం సాధనలో ముఖ్యపాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, టీడీపీ కార్యకర్తలు, అనేకమంది అభిమానులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ కాలనీ వినాయక యూత్ గణేష్ మండల్ ఆధ్వర్యంలో..

**భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 28:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో వినాయక యూత్ గణేష్ మండల్ నిర్వాహకుల ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణనాథునికి అర్చకులు రాజశేఖర్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొప్పగా మహా గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు విగ్నేశ్వరుని కృపకు అందరూ పాత్రులే,వినాయకుడి పూజలలో అందరూ పాల్గోనాలని వినాయక యూత్ సభ్యులు కోరారు.ప్రథమ పూజా కార్యక్రమంలో జర్నలిస్టులు వానరసి జగన్, జగదీష్,గోపాల్ దంపతులు, వంశీ, సాయి,అభి, అరుణ్, బబ్లు , అనురాగ, పృద్వి , శ్రీరామ్,రిత్విక్, సాయి నిఖిల్, భాగ్యనగర్ కాలనీ వాసులు, తదితరులు గణనాథుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విగ్రహదాత మాజీ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి

**ఆధ్వర్యంలోగణనాథుని విగ్రహ ప్రతిష్ఠ అట్టహాసం**



**నమస్తే భారత్ :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డులో వినాయక చవితి వేడుకలు భక్తి శ్రద్ధలతో అట్ట హాసంగా జరిగాయి. మాజీ కౌన్సిలర్, విగ్రహ దాత విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ఏకదంత వరసిద్ధి వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ఠ, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ దాత, మాజీ కౌన్సిలర్, విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు సిద్ధించాలని, ప్రతి ఒక్కరి జీవితంలో, ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. గణనాథుని కరుణాకటాక్షాలతో మరిపెడ పట్టణం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ప్రతిష్ఠోత్సవంలో మున్సిపల్ కేంద్రంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాభక్తులతో పూజలు చేశారు. గణనాథుని నామస్మరణతో ప్రాంగణం మార్మోగింది. భక్తులు సకల శుభాలు కలగాలని, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. వినాయకుని మహిమను కీర్తిస్తూ, భక్తి గీతాలతో గణనాథుని పూజించారు

# నాలుగో వార్డులో కొలువుతీరిన గణపయ్య



**నమస్తే భారత్ :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని నాలుగో వార్డులో వినాయక చవితి సందర్భంగా బాలల గణపతి, బాల గణపతి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. చిన్నారుల ఉత్సాహం, భక్తుల శ్రద్ధలతో భక్తిమయంగా మారింది. కమిటీ సభ్యులు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో ప్రజలందరికీ సిరిసంపదలు ఆయురారోగ్యాలు, సిద్ధించాలని, ప్రతి ఇంటిలో సుఖశాంతులు నెలకొనాలని, విజయాలు లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు నడుస్తుండగా నామస్మరణలు, భక్తి గీతాలు ఆలపించడంతో ప్రాంతమంతా గణనాథుని నామంతో మార్మోగింది. వినాయకుని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా చిన్నారులు ప్రత్యేకంగా పాల్గొని గణపతి ప్రాంగణంలో మరింత సందడిగా

# బిజెపి జిల్లా అధ్యక్ష పదవికి అయినంపూడి శ్రీదేవి రాజీనామా చేయాలి : మండల సీనియర్ నాయకులు

**సీనియర్ నాయకుల అభిప్రాయాలకు భిన్నంగా బిజెపి పోడూరు మండల కమిటీ ఏర్పాటు**
**రాష్ట్ర, జిల్లా నాయకులు పట్టించుకోని వైనం**
**కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ సైతం పట్టించుకోకవటం లేదని ఆవేదన**

**నమస్తే భారత్, పోడూరు, ఆగస్టు - 28 :**బిజెపి పోడూరు మండల కమిటీని అప్రజాస్వామికంగా ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి నిరంకుశ ధోరణిని తీవ్రంగా ఖండిస్తూ ఆమె పదవికి రాజీనామా చేయాలని పోడూరు మండల బిజెపి సీనియర్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పోడూరు శివాలయం వద్ద బిజెపి గ్రామ అధ్యక్షుడు గుత్తుల వెంకటేశ్వర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల మాజీ ఉపాధ్యక్షులు జవ్వాది నానాజీ, మండల మాజీ జనరల్ సెక్రెటరీ నిల్లా కోట మల్లేశ్వరరావు, తదితర నాయకులు మాట్లాడుతూపోడూరు మండల అధ్యక్ష పదవి అప్రజాస్వామికంగా నిరంకుశ ధోరణిలో కమిటీ ఏర్పాటు చేశారన్నారు. జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పుల్లాజి, ఉపాధ్యక్షుడు చెల్లుబోయిన మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారన్నారు . సీనియర్ కార్యకర్తల అభిప్రాయాలు పరిగణించలేదని, సమావేశంలో చర్చ లేకుండానే కార్యకర్తల అభిప్రాయాలకు వ్యతిరేకంగా జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి ఏకపక్ష నిర్ణయంతోనే మండల అధ్యక్ష ఎన్నిక జరిగిందన్నారు. దీనితో సీనియర్ నాయకులు, కార్యకర్తలు విభేదించారన్నారు. అయినప్పటికీ నా నిర్ణయాన్ని కాదనడానికి వీలులేదని జిల్లా అధ్యక్షురాలు కార్యకర్తల్ని భయపెట్టి మండల కమిటీని ఏర్పాటు చేయడం సరికాదని విమర్శించారు. రాష్ట్ర, జిల్లా నాయకుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లిన ఎటువంటి పరిష్కారం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ దృష్టికి తీసుకుని వెళ్ళినా పట్టించుకోలేదని వాపోయారు. కార్యక్రమంలో పోడూరు గ్రామాధ్యక్షులు గుత్తుల వెంకటేశ్వరరావు,మాజీ మండల ఉపాధ్యక్షులు జవ్వాది నానాజి, మాజీ మండల జనరల్ సెక్రటరీ నిల్లా కోట మల్లేశ్వర రావు, మినిమించిలిపాడు అధ్యక్షులు పాతగొలు శ్రీనిబాబు,పండిత విల్లూరు అధ్యక్షులు కడలి తిరుమలరావు, వద్దిపర్రు అధ్యక్షుడు గెద్దాడ రామాంజనేయులు, పెనుమదం అధ్యక్షులు పిటక మురళి, నాయకులు తోలేటి రామారావు, నిల్లా శ్రీనివాసు, ఓసూరి కుసుమ కుమారి,గుడాల మూర్తి,గొలుగూరి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతులు సాంకేతికను వినియోగించుకోవాలి : ఏడిఏ మురళీకృష్ణ

**ప్రముఖులతో కలిసి సాలువా, పుష్పగుచ్ఛంతో ఘన సత్కారం**
**చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సామాజిక వర్గానికి మరింత అభివృద్ధి**



**నమస్తే భారత్, పోడూరు, ఆగస్టు 28 :** టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాజీ మంత్రి, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, రెడ్డి అనంత కుమారి దంపతులను అభినందించారు. పలువురు ప్రముఖులు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు. ఆ చంటి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ రెడ్డి సుబ్రహ్మణ్యం తన అనుభవం, కృషితో బీసీ వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో కార్పొరేషన్ మరింత చురుకుగా పనిచేస్తుందని, సామాజిక న్యాయం సాధనలో ముఖ్యపాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, టీడీపీ కార్యకర్తలు, అనేకమంది అభిమానులు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ పర్యవేక్షణలో విజయవంతమైన నిర్మల్ పోలీసుల రెస్క్యూ ఆపరేషన్**
**గోదావరి నదిలో చిక్కుకున్న ముగ్గురిని రక్షించిన నిర్మల్ పోలీసులు**
**రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్న పోలీసు అధికారులకు, రెస్క్యూ టీమ్ కు,NDRF బృందానికి అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్**







**తేదీ, 28. 08. 2025, (నమస్తే భరత్ ప్రతినిధి):**నిర్మల్ జిల్లా మునిపెల్లి గ్రామం వద్ద ఉన్న గోదావరి నది పరిసర ప్రాంతంలో పశువుల కాయడానికి వెళ్లిన ముగ్గురు పశువుల కాపర్లు గోదావరి వరద నీటిలో చిక్కుకున్నారు.విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు,పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు రెస్క్యూ బృందాలు కలిసి ఇద్దరి ప్రాణాలను రక్షించారు.అయితే వరద ప్రవాహం ఎక్కువ అవడంతో శంకర్ అనే వ్యక్తి నది అవతలి ఒడ్డుపైనే ఉండిపోయాడు.దీంతో జిల్లా ఎస్పీ హుటాహుటిన అక్కడికి చేరుకొని రక్షణా ప్రయత్నాలు ప్రారంభించారు.రాత్రి వరకు అక్కడే ఉండి రక్షణ చర్యలు కొనసాగించారు. నిన్న రాత్రంతా అక్కడే పోలీస్ అధికారులను,సిబ్బందిని అక్కడే ఉండి పర్యవేక్షించడం జరిగింది.మళ్ళీ ఈరోజు ఉదయమే ఎస్పీ అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి పై అధికారులతో మాట్లాడి రెస్క్యూ, NDRF బృందాలను రంగంలోకి దింపారు. డ్రోన్ ల సహాయం తో మొదలు సెల్ఫోన్ ను, ఆహారాన్ని పంపించి సహాయక చర్యలు చేపట్టారు.ఆ తర్వాత ఎస్పీ పర్యవేక్షనలో, రెస్క్యూ టీమ్, NDRF బృందం కలిసి చిక్కుకున్న వ్యక్తిని క్షేమంగా అవతలి ఒడ్డునుండి బయటకు తీసుకు రావడం జరిగింది. ఆ తర్వాత జిల్లా ఎస్పీ ఆ వ్యక్తికి దగ్గరుండి వైద్య పరీక్షలు చేయించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మరియు కాపాడిన బాధితుని కుటుంబ సభ్యులు ఎస్పీ గారికి, పోలీస్ బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల, మాట్లాడుతూ ఈ రెస్క్యూ ఆపరేషన్ లో సహకరించిన వారందరికి అభినందనలు తెలుపుతూ, వర్షాకాలంలో గోదావరి నది పరిసర ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి. పశువుల కాపరులు మరియు మత్స్యకారులు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలి. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం అంకితభావంతో కృషి చేస్తుంది" అని సూచించారు.ఈ రెస్క్యూ ఆపరేషన్లో జిల్లా ఎస్పీ డా.జి .జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ,NDRFబృందం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అమరవీరుల పోరాటం చిరస్మరణీయం



**నమస్తే భారత్:-తొర్రూరు:**విద్యుత్ అమరవీరుల పోరాటం చిరస్మరణీయమని, బషీర్‌బాగ్ పోరాట స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు అన్నారు.2000 సంవత్సరం ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో జరిగిన విద్యుత్ ఉద్యమ పోరాటంలో అమరులైన కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిల వర్ధంతి సందర్భంగా న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలో అమరుల చిత్రపటాల వద్ద ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.విద్యుత్ చార్జీలను తగ్గించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమిస్తున్న తరుణంలో ప్రభుత్వం పోలీసులతో భాష్ప వాయువును ప్రయోగించి, గుర్రాలతో తొక్కించి కాల్పులు జరపడంతో ముగ్గురు నేలకొరిగారని గుర్తు చేశారు. పెంచినవిద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకుని అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టి అనేక నిర్బంధాలను పెట్టినప్పటికీ ఆనాడు అనేక పోరాటాలు చేసిన చరిత్ర వామపక్ష పార్టీలకు ఉన్నదన్నారు. నేడు అదే రీతిలో కేంద్ర ప్రభుత్వం విద్యుత్తు సంస్కరణలపై అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడి రైతులకు మేలు జరిగే విధంగా చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అవారి శ్రీను, పాశం కొమురయ్య, శివరాత్రి ఎల్లయ్య, సందీప్, దిలీప్, బొల్లం వెంకన్న, ముత్తయ్య, పాశం ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు సమస్యలను మున్సిపాలిటీ కమిషనర్ పరిష్కరించాలి

**సురేష్ డిమాండ్ చేశారు**



**నమస్తే భారత్ :-మరిపెడ:**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఎనిమిదో వార్డ్ కూన్య తండా లో తండాలో పలు వీధుల్లో మా తండావాసులు నడవలేని స్థితిలో రహదారులు ఉన్నాయని పలుమార్లు మున్సిపాలిటీ కమిషనర్ కు విన్నవించినప్పటికీ పెడచెవున పెడతా ఉన్నారు మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం వల్లనే మా రహదారులు బురదమయంగా మారినాయి అధికారులు నిర్లక్ష్యం వేడి రోడ్డు మరమ్మతులు చేయాలని సురేష్ మాట్లాడుతూ అన్నారు లేనియెడల మా తండావాసులతో కలిసి మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సురేష్ మాట్లాడుతూ డిమాండ్ చేశారు కనీసం మా తండాలో దోమల మందు రోడ్డు ఇరువైపులా చెట్లని తొలగించకుండా మున్సిపాలిటీ ఆవరణంలో పరిశుభ్రత చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నటువంటి డిమాండ్ చేసినాడు సురేష్ జానకి కనకమ్మా లక్ష్మి శ్రీను అబమ్మ బీమా ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## మనందరి ఆరాధ్య దైవం. పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి



**గాజులరామారం:** నదులకు సైతం నడకలు నేర్పి నేలలను సస్యశ్యామలం చేసిన. అపర భగీరథుడు. చిల్లులు పడిన ఎన్నో గుండెలను పూడ్చి ఆ ఇంటి దీపం ఆరిపోకుండా నిలిపిన ఆరోగ్య శ్రీ దాత. బడుగు బలహీన అట్టడుగు వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరికి విద్యా దానం చేసిన విద్యాప్రదాత. ఆకలి పేదరికం అనే మహమ్మారని తన అభివృద్ధి వజ్రాయుధంతో. నిర్వీర్యం చేసి రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను అభివృద్ధి పథంలో నడిపి. రైతు మహిళా. విద్యార్థి కార్మిక కర్షక పక్షపాతిగా అన్ని వర్గాలకు ఏదో విధంగా సహాయ ఫలాలను అందించిన. మన దివంగత నేత ప్రియతమ నాయకుడు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి. సెప్టెంబర్. 2. వ తేదీన. గాజులరామారం. మహాదేవపురం చౌరస్తాలో.. రామచంద్రా రెడ్డి గారి ఆధ్వర్యంలో. వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహ ఆవిష్కరణకు. గౌరవనీయులైన. వైయస్ విజయమ్మ గారిని ఆహ్వానించిన. సాతాల గోపాల్. జగదీశ్వర్ రెడ్డి. మల్లు సురేందర్ రెడ్డి. వెంకటస్వామి రెడ్డి. ధనుంజయ రెడ్డి. రాయల్. వై ఉత్తమ్ రెడ్డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఓజీ నుండి వచ్చిన సువ్వి సువ్వి కూడా కాపీనా




"ఏదైనా దొంగతనం చేస్తే వెంటనే దొరికిపోవడం వాడి స్టైల్" అంటూ జులాయి సినిమాలో బ్రహ్మానందం గురించి అల్లు అర్జున్‌కి రాజేంద్ర ప్రసాద్ చెప్పే డైలాగ్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకి దారి తీసింది . ఎందుకంటే ఆ డైలాగ్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్‌కి పర్‌ఫెక్ట్‌గా సూటవుతోంది అని నెటిజన్లు సెటైర్లు పేలుస్తున్నారు. తమన్‌పై "కాపీ మాస్టర్" అన్న అపవాదు కొత్తది కాదు. హిందీ, ఇంగ్లీష్ సినిమాల నుంచి ట్యూన్లు కాపీ చేస్తూ వచ్చారని, ఇప్పటికే ఎన్నోసార్లు సాక్ష్యాలతో సహా సోషల్ మీడియాలో ఆయనపై విమర్శలు వచ్చిన సంగతీ తెలిసిందే. అయినా తన పని తీరు మార్చుకోకుండా మళ్లీ మళ్లీ అదే పని చేస్తుండటంపై నెటిజన్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు.పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఓజీ చిత్రం నుంచి వచ్చిన ఫస్ట్ సింగిల్ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. హీరో కేరెక్టర్‌ను హై లైట్ చేసేలా ఉన్న ఈ మ్యూజిక్ ట్రాక్ యూట్యూబ్‌లో ట్రెండింగ్‌కి చేరింది. అయితే ఆ సాంగ్ హిందీ మూవీ బేబీ జాన్ ట్యూన్‌ను పోలి ఉందంటూ సోషల్ మీడియాలో తమన్‌ను తీవ్రంగా ట్రోల్ చేశారు. దాంతో ప్రభాస్ అభిమానులు కూడా రియాక్ట్ అవుతూ, తమన్‌ను ద రాజా సాబ్ మూవీ నుంచి తీసేయాలంటూ అనే హ్యాష్‌ట్యాగ్‌ను ట్రెండ్ చేశారు. ఈ చర్చ నడుస్తున్న క్రమంలోనే థమన్ సంగీత సారథ్యంలో రూపొందిన సువ్వి సువ్వి సాంగ్ విడుదలైంది. ఇది కూడా కాపీ అని కొందరు అనుమానిస్తున్నారు.ఈ మెలోడీ ట్రాక్ అందరికి నచ్చినప్పటికీ కొందరు మాత్రం ఇది హీరో నందు నటించిన సవారి సినిమాలోని "ఉండిపోవా నువ్విలా రెండు కళ్ల లోపల" అనే పాటను పోలి ఉందని పలువురు ట్వీట్లు చేస్తూ తమన్‌పై మళ్ళీ సెటైర్లు వేస్తున్నారు. షేఖర్ చంద్ర అందించిన ఆ మ్యూజిక్ అప్పట్లో ఎంతో ప్రశంసలు అందుకుంది. అయితే పవన్ కళ్యాణ్ లాంటి స్టార్ సినిమాకి సంగీతం అందిస్తున్న తమన్ జాగ్రత్త తీసుకోకపోవడం పట్ల అభిమానులు తీవ్రంగా మండిపడుతున్నారు. "ఒక స్టార్ హీరో సినిమా చేస్తున్నప్పుడు ఇలాంటివి కనీసం వెరిఫై చేయవలసిందే కదా?" అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. అయితే మరోవైపు, తమన్‌పై కావాలని ట్రోలింగ్ చేస్తున్నారని, ఇది ముందుగానే ప్లాన్ చేసిన నెగెటివ్ క్యాంపెయిన్ మాత్రమే అని కొంతమంది ఆయనను సపోర్ట్ చేస్తున్నారు. ఇక ఓజీ దసరా కానుకగా సెప్టెంబర్ 25న ఈ చిత్రం విడుదలకానుండగా, ఈ నెల 29 నుంచి యూఎస్ ప్రీమియర్స్‌కి అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం కానుంది. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో , పవన్ కళ్యాణ్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తోంది. ఇమ్రాన్‌హష్మీకీలక పాత్రలో కనిపించనున్నారు.

# మెగా పవర్ స్టార్ బ్లాస్ట్ రహమాన్ డప్పు రామ్ చరణ్ స్టెప్పు.




రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం పెద్ది. పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. మూవీకి సంబంధించిన అప్‌డేట్స్ మెగా ఫ్యాన్స్‌లో జోష్ నింపుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా కోసం క్రేజీ ట్యూన్స్‌ను సిద్ధం చేస్తుండగా, ఇవి మూవీపై అంచనాలు భారీగా పెంచుతున్నాయి. లెజెండరీ మ్యూజీషియన్ ఏఆర్ రెహమాన్ అదిరిపోయే ట్యూన్స్ రెడీ చేస్తున్నారట. ఈ క్రమంలో పెద్ది పై ఆసక్తి రోజురోజుకీ పెరుగుతోంది. దర్శకుడు బుచ్చి బాబు సానా తెరకెక్కిస్తున్న ఈ సినిమా ఒక పవర్‌ఫుల్ స్పోర్ట్స్ డ్రామా గా రూపొందుతోంది. మేకింగ్ పరంగా భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రానికి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.ఈ సినిమా నిర్మాణాన్ని మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నారు.ఈ రోజు (ఆగస్ట్ 27) వినాయక చవితి సందర్భంగా మూవీ యూనిట్ నుండి ఓ భారీ అప్డేట్ వెలువడింది. సినిమాలోని ఓ మాస్ బీట్ సాంగ్‌కి సంబంధించిన షూటింగ్ నేడు ప్రారంభమైందని ప్రకటించారు. ఈ పాటకు సంగీతం అందించింది లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఏ.ఆర్. రెహమాన్. సమాచారం ప్రకారం, ఇది సినిమాలో ఓ హైలైట్ మాస్ నెంబర్‌గా నిలవనుందని టాక్.ఈ పాటను ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నాడు. ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన విషయం ఏంటంటే ఈ పాట కోసం 1000 మంది డ్యాన్సర్లు పాల్గొంటున్నారు. ఈ గ్రాండ్ సెట్‌ను మైసూర్‌లో ఏర్పాటు చేశారు. దీంతో ఈ సాంగ్ విజువల్స్ స్క్రీన్ మీద విపరీతంగా ఆకట్టుకునేలా ఉండబోతున్నాయి. ఈ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. రామ్ చరణ్ బుచ్చి బాబు కాంబో, రెహమాన్ మ్యూజిక్, జాన్వీ గ్లామర్, మాస్ బీట్ సాంగ్ తో మైత్రీ సంస్థ ఖాతాలో మరో విజయం చేరండం గ్యారెంటీ అని అంటున్నారు. ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉంటుందన్న విషయం కన్ఫార్మ్ అయ్యింది.హీరోయిన్ సమంత, రామ్ చరణ్ సరసన ఆడిపాడితారన్న టాక్ వినిపిస్తోంది

# స్పిరిట్ సినిమాలో ప్రభాస్ తండ్రిగా స్టార్ హీరో.



రెబల్ స్టార్ ప్రభాస్ లైనప్ చేసిన సినిమాలు చేస్తుంటే మెంటలెక్కుతుందిగా.. గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తున్నాడు ప్రభాస్. సలార్, కల్కి సినిమాలు ఇచ్చిన హిట్ తో ప్రభాస్ స్పీడ్ పెంచేశాడు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన సలార్ సినిమా భారీ హిట్ సొంతం చేసుకుంది. దాదాపు ఆరేళ్ళ తర్వాత ఈ సినిమాతో అభిమానులకు మంచి మీల్స్ పెట్టాడు ప్రభాస్. సలార్ సినిమాసక్సెస్ ను ఫ్యాన్ ఎంజాయ్ చేసేలోగా కల్కి సినిమాను దింపాడు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన కల్కి సినిమా సంచలన విజయాన్ని అందుకుంది. ఈ మూవీ ఏకంగా రూ. 1000కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇక ఇప్పుడు ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ షూటింగ్స్‌లో బిజీగా ఉన్నాడు. త్వరలోనే రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. పిచ్చిలేపిందిగా.! కిక్ సినిమాలో ఇలియానా చెల్లి ఇప్పుడు ఎలా ఉందో తెలుసా.మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రభాస్ డ్యూయల్ రోల్ లో కనిపించనున్నాడు. హారర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. అలాగే ఈ సినిమాను డిసెంబర్ 5న రిలీజ్ చేయనున్నారు. ఈ సినిమా తర్వాత సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు ప్రభాస్. ఈ సినిమా షూటింగ్ కూడా త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ సినిమాకు స్పిరిట్ అనే టైటిల్ ను ఖరారు చేశారు. అలాగే ఈ సినిమాలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించనున్నాడు.105 కేజీల బరువు పెరిగా.. పిచ్చిపిచ్చిగా ట్రోల్ చేశారు.. హీరోయిన్ ఎమోషనల్ కామెంట్స్ ఇదిలా ఉంటే ఇప్పుడు స్పిరిట్ సినిమా గురించి ఓ ఆసక్తికర వార్త సినిమా ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతుంది. సందీప్ రెడ్డి స్పిరిట్ సినిమాను పవర్ ఫుల్ కథతో తెరకెక్కిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో ప్రభాస్ తండ్రి పాత్రలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్నారని టాక్ వినిపిస్తుంది. స్పిరిట్ సినిమాలో ప్రభాస్ తండ్రి పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలుస్తుంది. ఇందుకోసం మెగాస్టార్ ను సంప్రదిస్తున్నారట సందీప్ రెడ్డి. యానిమల్ సినిమాలో రణబీర్ తండ్రి పాత్రలో అనిల్ కపూర్ నటించి మెప్పించారు. ఇప్పుడు స్పిరిట్ సినిమాలోనూ హీరో తండ్రి పాత్ర హైలైట్ గా ఉంటుందని తెలుస్తుంది. అందుకోసం చిరంజీవిని రంగంలోకి దింపుతున్నారని అంటున్నారు. మరి ఈ వార్తల్లో వాస్తవం ఎంత అన్నది తెలియాల్సి ఉంది.

# మీ లవ్‌కి ఇన్సురెన్స్ చేసుకున్నారా




తమిళ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ దర్శకత్వం వదిలేసి వరుస సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. గతేడాది లవ్‌టుడే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ నటుడు రీసెంట్‌గా డ్రాగన్ సినిమాతో మరో హిట్‌ని అందుకున్నాడు. అయితే తాజాగా ప్రదీప్ మరో రెండు సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఇప్పటికే ప్రేమలు భామ మమితా బైజుతో డ్యూడ్ అనే సినిమా చేస్తున్న ప్రదీప్ తాజాగా మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు.ఈ సినిమాకు నయనతార భర్త విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్ ఎస్ లలిత్ కుమార్‌తో కలిసి నయనతార నిర్మిస్తుంది.ప్రదీప్ రంగనాథన్‌తో పాటు, సూర్య, కృతి శెట్టి, యోగి బాబు, సీమాన్, గౌరీ కిషన్, షా రా తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా ఫస్ట్ పంచ్ పేరిటా టీజర్‌ను విడుదల చేశారు. భవిష్యత్‌లో(2040) ప్రేమ ఎలా ఉండబోతుంది అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. ఇక ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు నయనతార ప్రకటించింది. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని ఆమె తెలిపారు.%అ%ఈ టీజర్‌లో చెన్నై భవిష్యత్‌లో ఎలా ఉండబోతుందని చూపించారు. హాలీవుడ్ తరహాలో కోలీవుడ్ కొండపై రాసి ఉండగా.. "మిషన్ ఇంపాజిబుల్ 14" సినిమాలో యష్ నటిసున్నట్లు, రజినీకాంత్ 2040లో తలైవర్ 189 చేస్తున్నట్లు ఆసక్తికరంగా తీర్చిదిద్దారు మేకర్స్.

# పెళ్లికి రెడీ అయిన మరో ముద్దుగుమ్మ



ఈ మధ్య కాలంలో సెలబ్రిటీల ప్రేమ, పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో ఎంతగా హల్‌చల్ చేస్తుంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొందరు అఫీషియల్‌గా ప్రకటిస్తుండగా, మరి కొందరు మాత్రం పెళ్లి వరకు ఆ విషయాన్ని సీక్రెట్‌గా ఉంచుతారు. టాలీవుడ్‌లో తన చక్కని నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి నివేదా పేతురాజ్ త్వరలో పెళ్లి చేసుకోబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ విషయాన్ని స్వయంగా సోషల్ మీడియా వేదికగా తెలియజేస్తూ, తనకు ఇటీవలే ఎంగేజ్‌మెంట్ జరిగినట్టు తెలిపారు. అంతేకాకుండా తన కాబోయే వరుడిని అభిమానులకు పరిచయం చేస్తూ ఓ ఫోటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు.నివేదా తన జీవిత భాగస్వామి పేరు రాజ్‌హిత్ ఇబ్రాన్ అని తెలియజేసింది. ఆయన ఒక ప్రముఖ వ్యాపారవేత్తగా చెబుతున్నారు. అందుతున్న సమాచారం ప్రకారం, రాజ్‌హిత్ దుబాయ్‌కు చెందిన బిజినెస్ మ్యాన్ అని టాక్. ఈ ఏడాది చివర్లో వీరి వివాహ వేడుక జరగనున్నట్లు టాలీవుడ్ వర్గాలు భావిస్తున్నాయి. కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో నిరాడంబరంగా ఈ పెళ్లిని జరపాలని భావిస్తున్నారట. వివాహ తేదీ, వేదిక వంటి వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు.ఈ శుభవార్త బయటకు రావడంతో నివేదా అభిమానులు, పరిశ్రమలోని శ్రేయోభిలాషులు ఆమెకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తమిళంలో 'ఒరు నాల్ కూతు' సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసిన నివేదా, తెలుగులో 'మెంటల్ మదిలో' ద్వారా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత 'చిత్రలహరి', 'బ్రోచేవారెవరురా', 'అల వైకుంఠపురములో', 'రెడ్', 'విరాటపర్వం', 'పాగల్', 'దాస్ కా ధమ్కీ', 'బ్లడీ మేరీ' వంటి చిత్రాల్లో నటించి టాలీవుడ్ ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నారు. ప్రస్తుతం సినిమాలకు కొంత గ్యాప్ తీసుకున్న నివేదా, వ్యక్తిగత జీవితాన్ని మరో అధ్యాయంలోకి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఆమె కొత్త జీవితం సంతోషంగా, ప్రశాంతంగా సాగాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# బేబీ బంప్ తో మెగా కోడలు లావణ్య త్రిపాఠి



మెగా హీరో వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి ప్రేమ కథ ఇండస్ట్రీలో ఎంత హాట్ టాపిక్‌గా మారిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆరేళ్ల పాటు ప్రేమలో మునిగి తేలిన ఈ జంట ఆ తర్వాత పెద్దలని ఒప్పించి , 2023లో గ్రాండ్ వెడ్డింగ్ చేసుకున్నారు. అప్పటి నుంచి సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితాన్నీ బ్యాలెన్స్ చేస్తూ, హ్యాపీగా ముందుకు సాగుతున్నారు.ఈ ఏడాది మేలో లావణ్య త్రిపాఠి తన ప్రెగ్నెన్సీ వార్తను అధికారికంగా షేర్ చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆమె ఎక్కువగా పబ్లిక్‌గా కనిపించలేదు.అయితే, వినాయక చవితిని పురస్కరించుకుని, వరుణ్%–%లావణ్య దంపతులు ఇంట్లో గణేశుని పూజ నిర్వహించి, కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆ ఫొటోలో లావణ్య బేబీ బంప్‌తో మెరిసిపోతూ కనిపించారు. లావణ్య త్రిపాఠి గ్లామరస్ లుక్ ప్రస్తుతం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ఎంతో అందంగా, ఆనందంగా కనిపిస్తున్న ఈ జంట ఫొటో వైరల్ అవుతోంది. మెగా ఫ్యాన్స్ కూడా సోషల్ మీడియాలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. వరుణ్%–%లావణ్య త్వరలోనే తల్లితండ్రులు కాబోతున్నారు. ఈ క్యూట్ కపుల్ జీవితంలోకి మరో వ్యక్తి రాబోతున్నారు. ఈ మధుర క్షణాల్లో లావణ్యను ఇలా బేబీ బంప్‌తో చూడడం ఫ్యాన్స్‌కి ప్రత్యేక ఆనందాన్ని ఇచ్చింది.వరుణ్ తేజ్ కొన్నేళ్లుగా మంచి సక్సెస్ లు అందుకోలేకపోతున్నారు. వైవిధ్యమైన సినిమాలు ట్రై చేస్తున్న వరుణ్ వరుస ఫ్లాపులని తన ఖాతాలో వేసుకుంటున్నాడు. మరో వైపు లావణ్య త్రిపాఠి గతంలో మాదిరిగా సినిమాలు చేయడం లేదు. ఏదో అడపాదడపా అలా మెరిసి ఇలా పోతుంది.

# చారిత్రక కథతో వస్తున్న ద్రౌపతి 2



నేతాజీ ప్రొడక్షన్స్ తరపున చోళ చక్రవర్తి, జి.ఎం.ఫిల్మ్ కార్పొరేషన్ సంయుక్తంగా రూపొందిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'ద్రౌపతి –2'. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇది వరకు పళయ వన్నారపేట్టై, ద్రౌపతి, రుద్ర తాండవం, బకాసురన్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన మోహన్.జి ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో సినిమా రూపొందుతోంది. ఈ చిత్రంలో రిచర్డ్ రిషి, రక్షణ ఇందుసుదన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. నట్టి నటరాజ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇంకా వై.జి.మహేంద్రన్, నాడోడిగల్ భరణి, శరవణ సుబ్బయ్య, వేల్ రామమూర్తి, సిరాజ్ జానీ, దినేష్ లాంబా, గణేష్ గౌరంగ్, దివి, దేవయాని శర్మ, అరుణోదయన్ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567